విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, ఫిబ్రవరి 2023

6న కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-డోన్ : ఫిబ్రవరి 6న జరిగే కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయండని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు అన్నారు. గురువారం రాత్రి సీపీఐ తాడూరు శాఖ సమావేశం శాఖ కార్యదర్శి బంగారు మాధవయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, మండల కార్యదర్శి ఎస్. పులిశేఖర్ మాట్లాడుతూ జగనన్న కాలనీ లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణం కోసం ఈ నెల ఆరో తేదీన నంద్యాల కలెక్టరేట్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ధర్నాలో ఈ శాఖ నుంచి కూడా అధిక సంఖ్యలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ఇంటి నిర్మాణానికి ఎంత అవసరమో తెలుసు కానీ 1,80,000 ఇచ్చి ఇంటి నిర్మించుకోవాలని చెప్తున్నారు లేకపోతే ఇంటి స్థలం వెనక్కి తీసుకుంటామని లబ్ధిదారులను బెదిరించడం పద్ధతి కాదన్నారు. జగన్మోహన్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉంటే లబ్ధిదారులు కోరుకున్న మూడో ఆప్షన్ ప్రకారం ప్రభుత్వమే ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతులకు నకిలీ విత్తనాలు అమ్మి రైతులను నట్టేట ముంచిన ఎంపీ పోచ బ్రహ్మా నందరెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేసి నష్టపోయిన రైతును ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ మళ్ళీ నిర్వహించాలి

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కేంద్రం వద్ద జరిగిన సామాజిక తనిఖీ

గంటసేపు మాత్రమే నిర్వహించారని. 12 గ్రామ పంచాయతీల రిపోర్టు అంత త్వరగా ఎందుకు పూర్తి అవుతుందని దీని వెనక అంతర్యామేమిటని తక్షణమే ఈ విషయంపై జిల్లా కలెక్టర్ న్యాయ విచారణ చేసి మళ్లీ సామాజిక తనిఖీ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు వి.రఘురామూర్తి లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో వారు మాట్లాడారు. వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో ఎంత అవినీతి జరిగింది అనే విషయంపై నిర్వహించిన సామాజిక తనిఖీలో ఇద్దరు జిల్లా అధికారులు పాల్గొని తూతూ మంత్రంగా నిర్వహించారని కనీసం ఆయా గ్రామాల ప్రజలకు సమాచారం లేకుండా వారిని పిలువకుండా నిర్వహించడం జరిగిందన్నారు. కనీసం ఒక్కొక్క గ్రామ పంచాయితీ పనులపై 20 నిమిషాలు కూడా చర్చ జరగలేదంటే ఏం జరిగిందో అర్థం చేసుకోవాలని వారన్నారు. పెన్షన్లు,రోడ్లు, ఉపాధి హామీ పనుల పై అనేక సార్లు ఫిర్యాదులు అందాయని ప్రజలకు సక్రమంగా అందడం లేదని అధికారుల దృష్టికి చాలామంది తీసుకొచ్చారని అలాంటి వాటి గురించి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. గతంలో దాదాపు 7 గంటల పాటు నిర్వహించే సామాజిక తనిఖీ ఇప్పుడు గంటన్నర లోపే ముగించడం అనుమానాలకు తావిస్తుందన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మళ్లీ సామాజికతనిఖీ పకడ్బందీగా నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయం పై రాతపూర్వకంగా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు వారు తెలిపారు. సిపిఐ నాయకులు శ్రీనివాసులు, దినేష్, మహానంది, పోచయ్య, రాజు, భాష,వీరేంద్ర,వినోద్ పాల్గొన్నారు.

నిరసన దీక్షకు తరలి వెళ్ళిన ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర - చాగలమర్రి : సీపీఎస్ రద్దుకై ఎస్టీయూఆధ్వర్యంలో కడప

కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన దీక్షకు చాగలమర్రి ఎస్టీయూ నాయకులు శుక్రవారం తరలి వెళ్ళారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శివశంకర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామి మేరకు సీపీఎస్‌ను రద్దు చేయకుంటే ఉద్యమాన్ని ఉదృతంచేస్తామన్నారు. మండల శాఖఅధ్యక్షుడు సంజీవరెడ్డిఎస్టీయూ నాయకులు నరసింహులు, శేషాద్రి,సురే షప్ప,శ్రీనివాసులు,నారాయణరెడ్డి,మహబూబ్‌భాష,సుబ్బారావు,మునయ్య పాల్గొన్నారు.

5 న ఆర్‌టియస్ సమావేశం విజయవంతం చేయండి

విశాలాంధ్ర - బనగానపల్లి : రాష్ట్ర తెలుగు దేశం పార్టి ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గం లో ఆర్‌టిఎస్ సమావేశం నిర్వహిస్తున్నట్లు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్ రెడ్డి తెలిపారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉదయం 9గం.లకు జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో జరుగనున్న ఈ సమావే శానికి బనగానపల్లె నియోజకవర్గంలోని తెలుగు దేశం పార్టీ మండల నాయకులు,బూత్ ఇంచార్జ్‌లు, క్లస్టర్ ఇంచార్జ్‌లు, సెక్షన్ ఇంచార్జ్‌లు,కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు.

ఈ క్రాప్ నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జిల్లాలో రైతులు సాగు చేసిన పంటలకు ఈ క్రాప్

నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎస్. లింగం దిన్నె గ్రామంలో గ్రామ వ్యవసాయ సలహా సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రైతులు ఈ క్రాప్ తప్పనిసరిగా చేయించుకోవాలని అలాగే రైతు భరోసా కేంద్రాలు అందించే అన్ని సేవలను వినియోగించుకోవాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి, ఏఈఓ నరసింహ,విఏఏలు,వ్యవసాయ సలహాసంఘం సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

బలిజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : బలిజలు రాజకీయంగా,ఆర్థికంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని బలిజ సంఘం రాష్ట్ర కన్వీనర్, అహోబిలం బలిజ సంఘం అన్నదాన సత్రం ఉపాధ్యక్షులు గూడూరు సంజీవరాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆళ్లగడ్డలో లక్ష్మీనరసింహస్వామి పారువేట తిరుణాల సందర్భంగా బలిజ సంఘం నాయకులు మంగమ్మ గారి ప్రసాద్ ఆహ్వానం మేరకు ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజ సంఘం ఐక్యతతో ముందుకు సాగాలన్నారు. రాజకీయాలలో రాణించాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా బలిజల ఓటు బ్యాంకు అధికంగా ఉన్న ఉన్నత పదవులలో మాత్రం వారికి అవకాశం లేదన్నారు. కావున బలిజల ఐక్యతతో రాజకీయాలలో రాణించి ఉన్నత పదవులు చేపట్టడం ద్వారా అభివృద్ధి చెందుతారన్నారు.

టీడీపీ నాయకురాలు మృతికి సంతాపం

విశాలాంధ్ర - చాగలమర్రి : పట్టణంలోని పాత బస్టాండ్ వీధికి చెందిన

టీడీపీ నాయకుడు దాదాపీర్ సతీమణి టీడీపీ నాయకురాలు కౌసర్(36) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి భూమా అఖిలప్రియ,భార్గవరామ్ లు చాగలమర్రి చేరుకొని మృత దేహంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసారు.కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లా అన్వర్‌బాష,టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నర్సింహులు,మండల ప్రధాన కార్యదర్శి హనీఫ్,ఆలంసాగారి మౌళాలి,శ్యాబుల్, నాగూర్,బషీర్, గఫార్,నూర్ భాష తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: రోడ్డు నిబంధనలు పాటించాలనీ ఎంవిఐ క్రాంతి కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక పట్టణ శివారులోని రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర రాంగ్ రూట్ లో వెళ్తున్న 2 ప్యాసింజర్ ఆటోలు, 2 గూడ్స్ ఆటోలు, 5 ద్విచక్ర వాహనాలులకు 47 వేల రూపాయలను జరిమానా విధించారు. ప్రమాదాలు ఎక్కువగా రూరల్ పోలీస్ స్టేషన్ దగ్గర మరియు దొరపల్లి గ్రామానికి వెళ్లే రహదారి దగ్గర జరుగుతుండడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కోల్పతున్నారనీ అందువల్ల తనిఖీలు చేపట్టినట్టు క్రాంతి కుమార్ తెలిపారు. ప్రయాణికులు ప్రజలు సహకరించి అవగాహనతో మరియు రోడ్డు భద్రతలను పాటిస్తూ సరైన మార్గంలో ప్రయాణిస్తూ ఎవరికి హాని కలగకుండా ఉండాలని కోరారు.

వైయస్సార్ బీమా పేదలకు వరం

విశాలాంధ్ర - మిడుతూరు : గ్రామీణ ప్రాంత ప్రజలకు వైఎస్ఆర్ బీమా ఒక వరం అంటూ గ్రామ సర్పంచ్ మాదారు సాహెబ్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని చౌట్కూర్ గ్రామానికి చెందిన దూదేకుల భాష ఉదయం టి.బి వ్యాధి కారణం తో బాధ పడుతూ మృతి చెందాడు .వైఎస్ఆర్ భీమా పథకంలో భాగంగా, తక్షణ సహాయం కింద దహన ఖర్చులకి గానూ నామినీ అయిన వారీ సతీమణి దూదేకుల శరిపా బీ కీ రూ.10000 లు గ్రామ సర్పంచ్ మదార్ సాహెబ్ చేతులు మీదుగా గ్రామ పంచాయితీ కార్యదర్శి రవీంద్ర బాబు, బీజాన్ బీపర్యవేక్షణ లో,గ్రామ సంక్షేమ అధికారి గొల్లసామన్న ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది వాలంటీర్స్ సమక్షంలో అందజేశారు.

మెడికల్ కళాశాల నిర్మాణాలకు హైకోర్టు క్లీన్ చిట్

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాలలో మెడికల్ కళాశాల నిర్మాణాలకు హైకోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. నంద్యాల ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే శిల్పా రవి మాట్లాడుతూ మెడికల్ కళాశాల నిర్మాణంపై కొంతమంది ప్రజా ప్రయోజన వాజ్యం (పిల్) వేయడం జరిగిందని, ఈ పిల్ లను హైకోర్టు కొట్టి వేసిందని వివరించారు. ఆర్ఎఆర్ఎస్‌కు చెందిన 50ఎకరాల స్థలంలో 500 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ నిర్మాణానికి అడ్డంకులు తొలగాయని,రాజకీయ కారణాల వల్లనే మెడికల్ కళాశాలను అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నించాయని ఆరోపించారు. సీఎం జగన్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మెడికల్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారని, నంద్యాల ప్రజల తరఫున ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని, వచ్చే సంవత్సరం అడ్మిషన్లకు సిద్ధమవుతున్నామని, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్ళు పరిశీలించడం జరిగిందన్నారు. అలాగే నంద్యాల ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాల ఆధునీకరణకై ఆర్డిటి అనంతపురం వారి సహకారంతో రెండున్నర కోట్ల రూపాయలతో కళాశాల భవనాల నిర్మాణం పూర్తయిందని, ఈనెల 8న వాటిని ప్రారంభిస్తామన్నారు.

నంద్యాల అభివృద్ధికి తాము చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామని తెలిపారు.

మహిళలపై తాము స్పందించేది లేదు

- శిల్పా రవి : మాజీ మంత్రి అఖిలప్రియ వ్యాఖ్యలపై తాను స్పందించబోనని, ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూపిస్తామని, గతంలో 35 వేల మెజారిటీతో తాను గెలిచానని, తిరిగి సత్తా చూపించాల్సిన అవసరం తనకు లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తన సత్తా ఏంటో చూపిస్తానని, తాను ఆమె వ్యాఖ్యలను పట్టించుకోనని పేర్కొన్నారు. తాను తెలుగుదేశం పార్టీ పెద్దలలో టచ్ లో ఉండడం అనేది కేవలం టిడిపి నాయకుల మైండ్ డైవర్షన్ పాలిటిక్స్ అని, ఆమె ఆరోపణలను కొట్టి పారేశారు. వైకాపా పార్టీని, జగన్ మోహన్ రెడ్డిని వీడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నిసా, కౌన్సిలర్లు, వైకాపా నాయకులు పాల్గొన్నారు.

భూ పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-బేతంచెర్ల రూరల్ : మండలంలోని అంబాపురం గ్రామంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన. రాజేంద్రనాథరెడ్డి పేదలకు భూపట్టాలు శుక్రవారం ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. మద్దిలేటి స్వామి ముఖ ద్వారం నుండి అంబాపురం గ్రామం వరకు నూతనంగా వేసిన తారు రోడ్డును మంత్రి బుగ్గన చేతులు మీదుగా ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రారంభించిన తారు రోడ్డు ప్రాంగణం నుండి అంబాపురం గ్రామం వరకు పాదయాత్రను నిర్వహించారు. స్థానిక గ్రామంలో శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమం తాసిల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భూ సమస్యలు తీర్చుటకే, రి సర్వే చేసి ప్రభుత్వం ప్రజలకు శాశ్వత భూహక్కు పత్రాలను అందజేశారు. గత ప్రభుత్వం ఇష్టాను సారంగా ఆన్లైన్ మోసాలను చేసిందన్నారు.ముఖ్యంగా మండలంలో దొంగ పట్టాలను పుట్టించి రైతులను నానా ఇబ్బందులకు గురి చేశారన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో రైతులు తను దృష్టికి భూ సమస్యలు

తెచ్చినందువల్లే రాష్ట్రంలో భూ రీ సర్వే ను చేయించారన్నారు. స్థానిక గ్రామంలో మొత్తం 355 మందికి భూ హక్కు పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ ప్రియతం రెడ్డి గట్టి బందోబస్తు ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ సత్య దీప్, మండల సర్వేయర్ జోష్ణ,ఎంపీపీ బుగ్గన నాగ భూషణం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చలం రెడ్డి, వైసిపి నాయకులు ముర్తుజావలి, బాబుల్ రెడ్డి,బుగ్గన చంద్రారెడ్డి, పాపసాని చంద్రశేఖర్ రెడ్డి,పాపసాని రామచంద్ర రెడ్డి ఎంపిటిసి,యాదగిరి వెంకటేశ్వర్లు, ఆయా శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా

విశాలాంధ్ర-నందికొట్కూరు : కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రైతులకు మూడు లక్షల వరకు రుణమాఫీ వర్తింప చేయడం జరుగుతుందని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి అన్నారు. శుక్రవారం పట్టణంలో అశోక గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో జరిగిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం అశోక్ రత్నం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నిరంకుశ పాలనలో దేశం అభివృద్ధిని కోల్పోయిందని, దీంతో ప్రజలందరూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లను ఎదుర్కో వడం కోసమే రాహుల్ గాంధీ భారత్ జూడో పాదయాత్ర చేశారన్నారు. కేంద్రాన్ని ప్రశ్నించే ప్రతి పక్షాలతో పాటు మీడియాను అణిచివేసే బీజేపీ చర్యలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకిస్తున్నారన్నారు. దేశానికి పూర్వ వైభవం తీసుకురావడం కాంగ్రెస్‌కే సాధ్యమని అన్నారు.కార్యక్రమంలో నంద్యాల డీసీసీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహయాదవ్, నందికొట్కూరు కాంగ్రెసు పార్టీ ఇంచార్జి అశోక రత్నం, ఎన్ఎస్‌యూఐ జాతీయ అధ్యక్షుడు నాగమధుయాదవ్, రాష్ట్ర పీసీసీ మెంబర్ బాలస్వామి, జక్కరయ్య, సత్తార్, నంద్యాల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చింతల మోహన్ రావు, డోన్ ఇంచార్జి పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : కాంగ్రెస్ పార్టీతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి స్పష్టం చేశారు. శనివారం పట్టణంలోని చక్రం సమావేశం మందిరంలో నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు లక్ష్మీ నరసింహ యాదవ్, నాయకులు సత్తార్, జకరయ్య, మోహన్ రావు, ఇస్మాయిల్, ఇబ్రహీం, నాగ మధు యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అస్వస్థత ప్రభుత్వ వైద్యశాలకు తరలింపు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్: మండలంలోని పోలూరు గ్రామంలో సెయింట్ జాన్ పాఠశాల వెనుక భాగంలో సుమారు అర్ధఎకరా మురికిగుంట ఉండడంవల్ల పెద్ద ఎత్తున దుర్వాసన రావడం వల్ల పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దగ్గు, ఆయాసం, జలుబు రావడంతో 20 మంది విద్యార్థులకు అస్వస్థతకు గురి కావడంతో హుటాహుటిన చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించిన సంఘటన శుక్రవారం పోలూరు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన వ్యక్తి కర్నూలు జిల్లా కర్నూలు నగరంలో ఒక కళాశాల నందు లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ అధికారులకు పత్రికల ద్వారా గాని నేరుగా గాని తెలియపరచకుండా ప్రజాప్రతినిదిగా ఎన్నికైన వ్యక్తి చుట్టపు చూపుగా వచ్చి పోతున్నాడంవల్ల నే ఇటువంటి సమస్యలు ఈ సమస్య నెలకొని ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీనికి అధికారుల నిర్లక్ష్యం తోడు కావడంతో ఈ సమస్య ఏర్పడిందని గ్రామ ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. జరిగిన సంఘటనను గ్రామస్తులు మరియు , గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ తెలిపిన వివరాల మేరకు సెయింట్ జాన్ పాఠశాల వెనుక భాగంలో ఉన్న మురికిగుంట నుంచి ఓబులేసు అనే వ్యక్తి కౌలుకు తీసుకొని గడ్డి

పెంచుతున్న పొలానికి మురికి నీరు తరలించడంతో ఈ సంఘటన జరిగిందన్నారు.పాఠశాల యజమాన్యం గ్రామస్తులు అంబులెన్స్ వారికి ఫోన్ ద్వారా సమాచారం తెలియజేయడం వల్ల అస్వస్థకు గురైన విద్యార్థులను వెంటనే 3 అంబులెన్సుల ద్వారా ఆసుపత్రికి తరలించడం వల్ల ప్రమాదం తప్పిందని వారు తెలిపారు. అందువల్ల విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండడంతో గ్రామానికి తీసుకెళ్లామని కార్యదర్శి లక్ష్మణ్ తెలిపారు.

బాల్య వివాహాలను అరికడదాం

విశాలాంధ్ర- పాణ్యం : బాల్య వివాహాలను అరికట్టాలని సామాజిక మరియు ప్రవర్తన మార్పు సమన్వయకర్త విజయకుమార్ అన్నారు. మండల పరిధిలోని నెరవాడ సమీపంలో గల మహాత్మ జ్యోతిబాఫూలే రెసిడెన్షియల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినిలకు వ్యక్తిగత పరిశుభ్రత విద్య యొక్క ప్రాముఖ్యత రక్తహీనత గురించి శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అమ్మాయిలు ఆరోగ్యపరంగా సామాజికంగా ఆర్థికంగా ఎక్కువగా నష్టపోతారు అన్నారు. బాల్య వివాహాల వలన మాత శిశు మరణాలు ఎక్కువగా సంభవిస్తాయన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098,112 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు.విద్యార్థులు

ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని దానికి అనుగుణంగా చక్కని ప్రణాళికతో చదువుకొని మీ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయమ్మ సచివాలయం ఏఎన్ఎం నాగేశ్వరమ్మ ఉపాధ్యాయులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తుల వేధింపుల నుండి రక్షించండి

విశాలాంధ్ర-ఉయ్యాలవాడ: గ్రామస్తుల వేధింపుల నుండి తట్టుకోలేకపోతు

న్నామని రక్షించాలని ఎంపీడీవో ఉమామహేశ్వరరావును హరివరం గ్రామ సచివాలయ ఉద్యోగులు అభ్యర్థించారు. శుక్రవారం ఎంపీడీవోకు వారు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. గత కొద్దిరోజులుగా గ్రామంలోని నాయకులతో సమస్యలు ఎదుర్కొంటున్నామని, అన్ని సర్దుకుంటాయని ఎదురు చూసిన ఫలితం లేదన్నారు. సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహిస్తున్నప్పటికీ నాయకులు సమయ పాలన పాటించడం లేదని వేధిస్తున్నారని మానసిక శోభకు గురి చేస్తున్నారన్నారు. గతంలో తమ దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేదని ఇకనైనా రక్షణ కల్పించకపోతే విధులు నిర్వహించలేమన్నారు. ఇప్పటికైనా రక్షణ కల్పిస్తే విధులను ప్రశాంతంగా నిర్వహించగలుగుతామని వారు స్పష్టం చేశారు.

సిసి రోడ్డుకు భూమి పూజ

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : పట్టణంలో 14 వార్డు మక్కా మసీదు సర్కిల్ న్యామతున్నిసా మసీదు సందు నందు సిసి రోడ్డుకు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి భూమి పూజ చేశారు. అనంతరం మండలంలోని కృష్ణాపురం గ్రామం నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన నూతన గ్రామ సచివాలయంను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రారంభించడం జరిగింది. అనంతరం నూతన సచివాలయ ప్రారంభోత్సవ పూజ కార్యక్రమంల పాల్గొన్నారు. కృష్ణపురం గ్రామం నందు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డిని, శిల్పా భువనేశ్వర్ రెడ్డిని ఏబీఎం చర్చిలో గ్రామ ప్రజలు పూల మాలలతో పుష్పగుచ్చాలతో అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ప్రార్థనలో పాల్గొన్నారు. శ్రీశైలం నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి,రషీద్,ఎంపీపీ తిరుపాలమ్మ, శంకర్ రెడ్డి,మండల అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, సర్పంచ్ సంధ్యారాణి,కౌన్సిలర్లు, ఎంపిటిసిలు,సర్పంచులు ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కృష్ణాపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం చేయాలి

విశాలాంధ్ర-రుద్రవరం : విద్యార్థులకు ఏర్పాటు చేసే మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీవో మధు సూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నరసాపురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజనాన్ని , ముత్తలూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయ, ఆర్.బి.కె కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాలను పరిశీలించారు.సచివాలయ,ఉన్నత పాఠశాలలో రికార్డులను ఆయన పరిశీలించారు. ఈయన వెంట ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్, నరసాపురం కార్యదర్శి జయరామిరెడ్డి, ముత్తలూరు కార్యదర్శి ప్రభాకర్, సచివాలయ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

మన ఊరు...మన వీధి

విశాలాంధ్ర-వెలుగోడు : వెలుగోడు మండలం లో మన ఊరు - మన వీధి అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని ఎంపిడిఒ అమానుల్లా తెలిపారు. గ్రామాలలో ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను గుర్తించి వాటిని తక్షణమే పరిష్కరించడం ,ప్రాథమిక వసతులైన తాగునీరు,రోడ్లు, డ్రైనేజ్,వీధి లైట్లు మరియు వివిధ పథకాల కు సంబంధించిన సమస్యలను వీలైనంతగా తొందరగా పరిష్కరించడం చేస్తామన్నారు.ఈ కార్యక్రమం ప్రతి శుక్రవారం ప్రతి గ్రామంలో ఏదో ఒక వీధి ఎన్నుకొని,ఆ వీధిలో ఆ రోజు ఆ సచివాలయానికి సంబంధించిన ఉద్యోగులు,వి.ఏ.ఓ లు,ఎఫ్.ఏ లు,అందరూ పాల్గొని ఆ వీధి మొత్తం తిరగవలసి ఉంటుందని అన్నారు.ప్రజలు చెప్పిన సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం చేయడం,లేదంటే పెద్ద సమస్య లు ఉంటే నోట్ చేసుకుని ఎంపిడిఓ కి వివరాలు సమర్పించాలని అన్నారు. సర్పంచ్లు,ఎంపిటిసిలు, వార్డ్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు కూడా పాల్గొన వచ్చున్నారు.ఒక నెల షెడ్యూల్ మొత్తం(ఏవారం ఏవీధికి పోవాలి అనేది)ముందస్తుగా ఎంపిడిఓ కు ఇవ్వాలి. ఎంపిడిఓ, ఇఓఆర్ డి కూడా ఏదో ఒక గ్రామంలో పాల్గొంటారని అన్నారు. డీడీఓ పంచాయతీ కార్యదర్శి నోడల్ అధికారిగా ఉంటారు. వెలుగోడు జమ్మి నగర్ వీధిలో ఎంపిడిఒ అమానుల్లా, వేల్పనూరు లో కార్యదర్శి సుంకన్న , రేగడ గూడూరు లో కార్యదర్శి సలామ్ , గుంత కందాలలో విఆర్వో జబివుల్లా, అబ్దుల్లా పురం, బోయరేవులలో కార్యదర్శి వెంకట చౌడయ్య , విఆర్వో మాబాష ఆధ్వర్యంలో పాల్గొనడం జరిగింది.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా ఉండి, వాటికి దూరంగా ఉండాలని ఎస్ఐ రమేష్ రెడ్డి అన్నారు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ఎస్ ఎల్ ఎన్ డిగ్రీ కాలేజ్, స్కూల్ విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం దుష్ప్రభావాల గురించి ఆయన అవగాహన సదస్సును నిర్వహించారు. చదువుకోవాల్సిన వయసులో మాదకద్రవ్యాలకు బానిసలు అయితే ఉజ్వల భవిష్యత్తు నాశనమవుతుందని తెలిపారు. డ్రగ్స్ నివారణకు ప్రభుత్వం అనేక చర్యలను తీసుకుంటున్నదని, యువత కూడా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రగ్స్ వినియోగం ఒక ప్రమాదకరమైన వ్యసనమని తెలిపారు. వ్యసనాలకు దూరంగా ఉండి బాగా చదువుకొని రాణించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటికి టిడిపి కార్యక్రమం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: గత తెలుగుదేశం ప్రభుత్వ సంక్షేమ పాలనను

మళ్లీ తీసుకొని రావాలని శ్రీశైలం నియోజకవర్గం టిడిపి మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపాలిటీ 6వ వార్డు సిద్దేపల్లి రస్తా లో 3వ రోజు ఇదేం ఖర్మ- ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి జగన్ మోహన్ రెడ్డి నియంత పాలన పట్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఇంటింటికి వెళ్లి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, పట్టణ అధ్యక్షుడు జెట్టీ వేణుగోపాల్, మాజీ అజ్ కమిటీ అధ్యక్షుడు అహ్మద్ హుస్సేన్, వంగాల శివరాం రెడ్డి, జేబీవుల, నూరుల్లా, రామ్మూర్తి, సతీష్, యుగంధర్ రెడ్డి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 04, ఫిబ్రవరి 2023

జీవో నెంబర్ 17ను రద్దు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధుల నుండి వాడుకున్న వైయస్సార్ ప్రభుత్వం 450 కోట్లను తక్షణమే బోర్డుకు జమ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘం నగర అధ్యక్షులు ఆనందు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమం నుద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ మునెప్ప. నగర కార్యదర్శి జి చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ 2019సం..అధికారంలోకి వచ్చినటువంటి వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పైన ఉక్కు పాదం మోపుతూ జీవో నెంబర్ 17ని తీసుకొచ్చి కార్మిక సంక్షేమ బోర్డు నుండి 450 కోట్లని వాడుకొని కార్మికులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే ప్రభుత్వం వాడుకున్న నిధులను బోర్డుకు జమ చేయాలని. జిల్లా వ్యాప్తంగా 6వేల మంది భవన నిర్మాణ కార్మికుల క్లైమ్స్ పెండింగ్లో ఉన్నాయని తక్షణ మే రాష్ట్ర ప్రభుత్వం ఈ క్లైమ్సులని విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ముడీ సరుకులు ఇసుక, సిమెంటు, ఐరన్, మూడి సరుకులు ధరలు తగ్గించి భవన నిర్మాణ కార్మికులకు పనిముట్లు ఇచ్చి,ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. భవన నిర్మాణ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సీ రెహమాన్, ఏఐటీయూసీ ఉప కార్యదర్శి రామాంజనే యులు, రేణుక, నల్లన్న, ఈర్మియ, మహమ్మద్,కృష్ణ, ఆటో యూనియన్ నాయకులు ఈశ్వర్,రాము,కార్మికులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కలెక్టరేట్ ఎదుట ఈనెల 6వ తేది జరుగు ధర్నాను జయప్రదం చేయాలనీ నాయకులు కోరారు. శుక్రవారం సీపీఐ కర్నూలు నగర కౌన్సిల్ సమావేశం సీఆర్ భవన్‌లో నగర పార్టీ సహాయ కార్యదర్శి సి . మహేష్ అధ్యక్ష తన జరిగింది. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సీనియర్ నాయకులు కామ్రేడ్ కె.జగన్నాథం సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ఎన్ రసూల్,ఎస్ మునెప్ప హాజరై వారు మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ టిట్కో గృహాలు ఇందిరమ్మ బిల్డింగులు జగనన్న కాలనీ లబ్ధి దారులను సమీకరించి పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేయాలన్నారు. గతంలో అధికారంలో ఉన్న ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి ఇందిరమ్మ బిల్డింగుల పేరుతో జగన్నాథ్ గట్టులో దాదాపుగా పదివేల ఇళ్లను నిర్మించి వాటికి మౌలిక సదుపాయాలు కల్పించక వదిలివేయడం జరిగిందన్నారు. అంతలోనే తెలుగుదేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే టిడ్కో గృహాల పేరుతో 10,400 ఇండ్లు నిర్మించి అధికారం కోల్పోవడంతో ఇల్లు పూర్తి కాలేదన్నారు. నగరంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యేలు ఎంపీలు మంత్రులు అధికారులు కి ఏమైనా చిత్తశుద్ధి ఉంటే పేదల పట్ల నిబద్ధత ఉంటే తక్షణమే ఇందిరమ్మ గృహాలను టిడ్కో గృహాలను పూర్తి చేసి 20వేల మంది లబ్ధిదారులకు తక్షణమే అందించాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆ గృహాలను భూ పోరాటాల ద్వారా పేదలకు పంచుతామని హెచ్చరించారు. జగనన్న కాలనీ నిర్మా ణం చేసి తాళాలు పేదోడికి ఇస్తామని చెప్పి చెప్పినటు వంటి జగన్మోహన్‌రెడ్డి తీరా అధికారంలోకి వచ్చిన వెంటనే మాట మార్చి 1,80,000 మాత్రమే ఇస్తాము మీరే ఇల్లు నిర్మించుకోండి అని చెప్పడం చాలా సిగ్గుచేట న్నారు. ఇల్లు నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు పెంచాలని,ఇసుక,సిమెంటు,స్టీలు, ఇటుకలు, ఉచితంగా ప్రభుత్వమే సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్ర శేఖర్,నగర కార్యవర్గ సభ్యులు ఖాజా హుసేని,వెంకటేష్, గిడ్డమ్మ,బీసన్న, సోమన్న, ఈశ్వర్, ఏఐఎస్ఎఫ్,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శి శ్రీరాములు గౌడ్ శ్రీనివాసు లు మహిళలు నాయకురాలు రేణుక, శశికళ,విజయ ,మౌలాలి, రాము,అంజి, భాష,నారాయణస్వామి, కౌన్సిల్ మెంబర్స్ పాల్గొన్నారు.

సెక్యూరిటీ గార్డుపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర కర్నూలు - వైద్యశాల : సర్వజన వైద్యశాలలో వార్తల కవరేజ్ కోసం వెళ్లిన స్టూడియో కెమెరామెన్ శేఖర్‌పైన అక్కడ ఉండే సెక్యూరిటీ అధికారులు, వారి సిబ్బంది కలసి దాడి చేసి దుర్భాషలాడారని వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం జర్నలిస్టు నాయకులు సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసి వినతిపత్రం అందచేశారు. దాడిపై అన్ని వివరాలను తెప్పించుకొని దాడి చేసిన సెక్యూరిటీ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జర్నలిస్టులు నాయకులు నాగేంద్ర, పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ,నగర కోశాధికారి నజీర్ బాషా, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్,కర్నూలు నగర ఉపాధ్యక్షులు విద్య సాగర్,జిల్లా నాయకులు చంద్రమోహన్, నాగరాజు మునిస్వామి, గంగాధర్ శ్రీనాథ్ రెడ్డి,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- పత్తికొండ : మండలంలోని పందికోన గ్రామంలో బీసీ కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మునిస్వామి డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ పందికోన గ్రామం బీసీ కాలనీలో దాదాపుగా 600 కుటుంబాలు నివసిస్తున్నాయని, ప్రధాన వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో మురుగునీరు పేరుకుపోయి పారిశుధ్యం లోపించిందని, కాలనీవాసులు రోగాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి తక్షణమే సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

టౌన్ మోడల్ స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : నగరంలోని టౌన్ మోడల్ స్కూల్ లో 4వ తేదీ శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి రంగారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం 11 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఆయా పాఠశాలల విద్యార్థులను సైన్స్ ఎగ్జిబిషన్ సందర్శనకు అనుమతి ఇస్తారని,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఉండి వారికీ జాగ్రత్తగా చూపించాలని డిఈఓ సూచించారు. ఉదయం కింగ్ మార్కెట్ మున్సిపల్ హైస్కూల్, ఉర్దూ హై స్కూల్, మధ్యాహ్నం 1తర్వాత ప్రైవేటు ఇతర పాఠశాలల విద్యార్థులు సందర్శించ వచ్చని అన్నారు. కార్యక్రమంలో 125నుండి 150 వరకు ప్రదర్శన లు ఉంటాయన్నారు .వాటిలో పర్యావరణ హిత పదార్థాలు, వాతావరణ మార్పులు, గణితము, ఆరోగ్యం, సాఫ్ట్ వేర్ యాప్స్ ఉంటాయన్నారు. ప్రతి అంశంలో రెండు ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి లో ఈ నెల 28న జరిగే ప్రదర్శనకు పంపిస్తామని డిఇఓ తెలిపారు.

మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - గోనెగండ్ల : ఏఐఎస్ఎఫ్ కర్నూలు జిల్లా నిర్మాణ మహాసభలను జయప్రదం చేయాలని గోనెగండ్ల లో స్థానిక ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ తాలూక అధ్యక్షుడు మునిస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 15,16 తేదీలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య టఏఐఎస్ఎఫ్ఊ నిర్మాణ మహాసభలను నిర్వహిస్తున్నామని ఈ మహాసభల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థివ్యతిరేక విధానాలపైనా పోరాటాలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి జిల్లా నిర్మాణ మహాసభలు ఉపయోగపడతాయన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా నూతన జాతీయ విద్యా విధానాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశపెట్టడాన్ని ఏఐఎస్ఎఫ్‌గా వ్యతిరేకిస్తున్నా మని తెలిపారు. కరపత్రాలను విడుదల చేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఇలాజ్,కాసిం వలి, జలీల్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మత్తులు వేయండి

విశాలాంధ్ర - దేవనకొండ : మండలంలోని బైరవకుంట,తిప్పతలమర్రి, కొత్తపేట,కరిడికొండ,మాదాపురం,వెంకటాపురం, బుర్రకుంట, నెల్లిబండ, వరిముక్కల గ్రామాల రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని ఎపిరైతుసంఘం ఆధ్వర్యంలో ఎమ్పీడిఓ కార్యాలయంలో ఎఓకు విన్నతిపత్రం అందజేశారు. గ్రామాలలో మార్చి నుండి ఊరుసులు,జాతర్లు మొదలవుతాయాని సరైన రోడ్లు లేకప్రజలు నానా అవస్థలు పడటం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లింకు రోడ్ల మరమత్తులకురూ.1000కోట్లు నిధులు కేటాయించింది కానీ కాంట్రాక్టులు ముందుకు రావడంలేదు నిధులు లేక బిల్లులు కావని అర్థం కావడం లేదు. తక్షణం మండలంలోని గ్రామీణా ప్రాంత రోడ్ల అభివృద్ధి,నిర్మాణ పనులు చేపట్టాలని సీపీఐ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యం.జగదీష్,మండల కార్యదర్శి శివశంకర్,మండల సహాయ కార్యదర్శులుయం.రాజు,జి. విజయకుమార్, భాస్కర్,నాగరాజులు తెలిపారు.

అక్రమ కర్ణాటక సారా ప్యాకెట్లు స్వాధీనం

విశాలాంధ్ర- హొళగుంద : కర్ణాటక రాష్ట్రంలోని సిరుగుప్ప తాలూకాకు చెందిన అలగునూరు నుండి అక్రమంగా కర్ణాటక సారా ప్యాకెట్లను తరలిస్తున్న నరసింహ రేవనలను పట్టుకొని అరెస్టు చేశామని ఎస్ఐ అబ్దుల్ జహీర్ శుక్రవారం తెలిపారు.ముద్దాయిల నుండి 288 టెట్రా పాకెట్లను స్వాధీన పరుచుకొని సెబ్ అధికారులకు స్వాధీన పరిచామని అన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని అన్నారు.

మోటారు సైకిళ్లను విద్యార్థులు నడపకూడదు

విశాలాంధ్ర -సి.బెళగల్ : మండల కేంద్రమైన సి.బెళగల్ లోని ఏపీ మోడల్ స్కూల్లో 9వ తరగతి, పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ చదువుతున్నటువంటి విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఎంపీడీవో ఏసీ రాముడు ఎస్ఐ పీరయ్య మాట్లాడుతూ విద్యార్థుల యొక్క నడవడిక గురించి అదేవిధంగా మోటార్ సైకిళ్లను అర్హత లేని విద్యార్థులు నడప రాదని విద్యార్థులు మోటారు సైకిళ్లను అజాగ్రత్తతో భయభక్తులు లేకుండా నడిపడంతో ప్రమాదాలకు గురై మీ తల్లిదండ్రులను కూడా బాధ పెడుతున్నారని, అలా గురికాకుండా జాగ్రత్త వహించాలని తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండి పిల్లలను గమనిస్తూ ఉండాలని, అలాగే విద్యార్థులుఅనవసరమైనటువంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉండి చదువు మీద శ్రద్ధ పెట్టి ఉన్నతమైనటువంటి శిఖరాలను అధిరోహించాలని, క్రమశిక్షణతో మెలిగి పాఠశాలలో ఉపాధ్యాయులు చెపుతున్నటువంటి పాఠ్యాంశాలను శ్రద్ధగా విని నేర్చుకుని మంచి స్థాయిలో స్థిరపడాలని పిల్లలకు సూచనలు ఇస్తూ విద్యార్థులతో సమావేశం నిర్వహించడం అయినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఏసీ రాముడు ఎస్సై పీరయ్య ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

కో ఆప్షన్ సభ్యురాలిగా బీబీ

విశాలాంధ్ర-మద్దికెర : మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన కట్టుబడి బీబీ మండల కో ఆప్షన్ సభ్యురాలుగా శుక్రవారం ఎన్నుకున్నారు. కట్టుబడి పెద్ద మస్తాన్ మండల కోఆప్షన్ సభ్యులుగా ఉంటూ మరణించడంతో నామినేషన్ల ఉపసంహరణ శుక్రవారం ముగియడంతో మధ్యాహ్నం ఎన్నికల అధికారి ఎండి ఖాన్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. నామినేషన్ బీబీ ఒక్కరే వేయడంతో పోటీలో ఎవరూ లేనందున కోఆప్షన్ సభ్యురాలుగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎంపికైన బీబీకి జడ్పిటిసి మురళీ ధర్ రెడ్డి,మండల అధ్యక్షురాలు అనిత యాదవ్,డి శ్రీనివాస్ యాదవ్, ఎంపీడీవో నరసింహమూర్తి, ఎంపీటీసీలు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ వైన్ షాపును ఎత్తివేయాలి

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు : పట్టణంలో పెద్ద బావి సమీపంలో ఉన్న మద్యం షాప్ ఆ ప్రాంతంలో ఉన్న స్కూల్ విద్యార్థినీలకు, మహిళలకు ఇబ్బందిగా మారింది తక్షణమే ఎత్తివేయాలని ఏపీ మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ మహిళా సమాఖ్య పట్టణ సమితి సభ్యురాలు ఈరమ్మ, నాగలక్ష్మి,సరోజ మాట్లాడుతూ ఈ మద్యం షాపు వల్ల నిత్యం మద్యం ప్రియులు తాగి ఆ ప్రాంతంలో మహిళలను భయాందోళన గురి చేస్తున్నారని ఆరోపించారు, మద్యం తాగి ఆ ప్రాంతంలో ఉన్న పిల్ల ముందు పడిపోవడం,కక్కడం తో పాటు నిత్యం గొడవలు పడుతున్నారని వారు తెలిపారు. ఈ మద్యం షాప్ సమీపంలో ప్రైవేట్ పాఠశాల ఉండడంతో నిత్యం విద్యార్థినీలు ,పాఠశాలలకు రావాలంటే మద్యం ప్రియులు తాగి ఎక్కడ ఏం చేస్తారో భయంతో ప్రాణాలు అరిచేత పెట్టుకుని పాఠశాల రావడం జరుగుతుందన్నారు. ఈమద్యం షాప్ ప్రధాన రహదారి ముందు ఉండడం వల్ల మహిళలు, విద్యార్థినీలు, మహిళలు, ఉద్యోగస్తులు భయంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రావడం పోవడం జరుగుతుందని, ప్రభుత్వం తక్షణమే ఈ మద్యం షాప్‌ను ఎత్తివేయాలని లేని పక్షంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు ఉమా,సరోజ, అరుణ,పార్వతి,శారద, సరస్వతి,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా కమిటీ సభ్యుల సమావేశం

విశాలాంధ్ర - సి. బెళగల్ : మండల కేంద్రమైన సి. బెళగల్‌లోని రైతు భరోసా కేంద్రంలో మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్ అధ్యక్షతన గ్రామ వ్యవసాయ సలహా కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామ సలహా మండలి ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశంలో రైతులు సమస్యలను మండల వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగింది. 50% సబ్సిడీతో జింకు మరియు జిప్సం అలాగే పోషకాల పంపిణీ సరఫరా చేయాలని అదేవిధంగా వ్యక్తిగతంగా రైతులకు వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు సబ్సిడీ ద్వారా అందించాలని కమిటీ సభ్యులు వ్యవసాయ అధికారి ని కోరారు. కమిటీ సభ్యులు సూచించిన ప్రతిపాదనలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని వ్యవసాయ అధికారి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయకులు బిందు, అంజలి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

భూమి మార్పుదల తనిఖీ

విశాలాంధ్ర-కోసిగి : మండల పరిధిలోని నేల కోసిగి, డి.బెళగల్ గ్రామాల్లో ఉన్న వ్యవసాయ భూమిని ల్యాండ్ కన్వెన్షన్ కింద భూమి మార్పుదల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోగా శుక్రవారం ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్ భూమిని చూసి రికార్డులు తనిఖీ చేశారు. డిబెళగల్ గ్రామం లో 15 ఎకరాలు, నేల కోసిగి గ్రామంలో ఏడు ఎకరాలు భూ రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా మండ లంలో ఉన్న సమస్యలను తహశీల్దార్ రుద్ర గౌడ్ కు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ అధికారులు సీనియర్ సర్వేయర్ బసవరాజు స్వామి, ఆర్ఐ శ్రీరాములు ఆయా గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

దళిత సమాఖ్య డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర -కర్నూలు : దళిత సంక్షేమాన్ని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని డి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ అన్నారు. శుక్రవారం దళిత హక్కుల పోరాట రాష్ట్ర సమితి డైరీని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.హెచ్.పి.ఎస్ జిల్లా నిర్మాణ బాధ్యులు ఎస్.మునెప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మహేష్ మాట్లాడుతూ సాంఘిక ఆర్థిక వెసులుబాటుకు గురైన దళిత ప్రజల అభ్యున్నతి కోసం జనాభా దామాషా ప్రకారం కేటాయింపులు జరపాల్సిన కేంద్ర ప్రభుత్వం. వారి సంక్షేమాన్ని విస్మరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని పూర్తిగా చట్టబద్ధత కల్పించాలని వారు అన్నారు. ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ప్రత్యక్ష ప్రయోజనాలకు ఉపయోగపడేలా దళిత వాడల అభివృద్ధిలో కొద్దో గొప్పోమేలు జరిగిందన్నారు. చట్టం వచ్చినప్పటి నుంచి ఇప్పటిదాకా పరిశీలన చేస్తే కేటాయించిన నిధులలో కేవలం 54.5% ఖర్చు చేశారని వారన్నారు. ఏ ప్రభుత్వాలు మారినా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని తీవ్ర నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. 2019-20బడ్జెట్లో సబ్ ప్లాన్కు 15000వేల కోట్ల రూపా యలు కేటాయించి, ప్రత్యక్ష ప్రయోజనాల కోసం మాత్రమే ఖర్చు చేయాల్సిన ఈ నిధులను నవరత్నాల కోసం 7257 వేల కోట్లను ఇతర సాధారణ పథకాల కోసం 2064వేల కోట్లు మొత్తంగా 9422వేల కోట్లను దారి మళ్ళించారన్నారు. మరో వైపు సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా అమలు చేసే పథకాలను నిలుపుదల చేశారన్నారు. రుణాలు ఇచ్చే కార్పొరేషన్లకు రూపాయి నిధులు లేవన్నారు. భూమి కొనుగోలు పథకం.విదేశీ విద్య,వ్యవసాయ బోర్లు,చిన్న పరిశ్రమలలాంటి వాటికి మంగళం పాడారన్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి అభివృద్ధి కోసం పాటుపడాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి.హెచ్.పి.ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సి.కుమార్, ఈశ్వర్ పాల్గొన్నారు.

శివలింగం పునప్రతిస్టాపనలో టీడీపీ నాయకులు

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : పట్టణ సమీపంలోని రుక్మిణి పాండురంగ స్వామి దేవాలయంలో శివలింగం పున ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ నియోజకవర్గ మాజీ ఇంచార్జి గుడిసె ఆది కృష్ణమ్మ,మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి,బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుడిసె శ్రీరాములు,ఎల్ఎల్సి మాజీ చైర్మన్ రామస్వామి,సోమశేఖర్ రెడ్డి పలువురుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం అప్పులలో కూరుకు పోయిందని సైకో పాలన పోయి,సైకిల్ పాలన రావాలన్నారు. రాష్ట్రంలో చేసిన అప్పులకు వడ్డీలకు సరిపోని రీతిలో ఆర్థిక సంక్షోభం కూరుకుపోయిందని, ఇప్పటికి మించి పోయిందేమీ లేదని మరో ఐదేళ్ల వైసీపీకి అవకాశమిస్తే భవిష్యత్ తరం పిల్లల బంగారు భవిష్యత్ సర్వనాశనమవు తుందని,మేధావులు, విద్యా వంతులు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు,వామపక్ష పార్టీల నాయకులు విశ్లేషిస్తున్న విషయాన్ని వారు తెలియజేశారు. ఎల్ఐసి రఘు,అనిల్, దేవాలయ కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు.వారివెంటఎండి.హుస్సేన్,సాదిక్,మల్లేష్ పాల్గొన్నారు.

వైభవంగా పంచమ మహోత్సవం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని నౌలేకల్ గ్రామంలో వెలసిన జగద్గురు మౌనేశ్వర స్వామి పంచమ వార్షిక జాతర మహోత్సవం స్వస్తి శాలి వాహన శకం 1944 శుభకృత్ నామ సంవత్సరము మాఘ మాసంశుద్ధ త్రయోదశి శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం 5గంటలకు స్వామి వారికి పంచ మృతాభిషేకంలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. 8-00గంట లకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఉదయం 11గంటలకు మహా మంగళ హారతి, అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం 4నుండి 6-15 నిమిషాల వరకు స్వామి వారికి బాజాభజంత్రీలు, కళశాలు, భజన బృందం వారిచే పల్లకిసేవ నౌలేకల్ గ్రామోత్సవం తిరిగి మౌనేశ్వరస్వామి దేవాలయంనకు ఊరేగింపుగా చేరింది. గ్రామ మాజీ సర్పంచ్ జయలక్ష్మీ, గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్ కుమార్ గౌడ్, వైస్ సర్పంచ్ హనుమప్ప వైసీపీ నాయకులు మానప్ప, బసవరాజు, హనుమంతు,అంజినయ్య, నాగరాజు,కాశీం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

విశాలాంధ్ర -సి.బెళగల్ : విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని మండల అభివృద్ధి అధికారి ఏసి రాము డు అన్నారు. శుక్రవారం సిబెళగల్ మండల కేంద్రం లోని ఏపీ మోడల్ స్కూల్ నందు మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ నిర్వహించి, ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ మీకు ప్రతిరోజు మధ్యాహ్నం అందించే భోజనం రుచికరంగా పెడుతున్నారా అలాగే పరిమాణంలోనూ సంతృప్తికరంగా అందిస్తున్నారా అని ఆయన పిల్లలు అడిగి తెలుసుకున్నారు. భోజనం సంతృప్తికరంగా ఉన్నదని ఆయన తెలియజేస్తూ మరింత మెరుగ్గా పిల్లలకు రుచికరమైన భోజనం అదే విధంగా పరిమాణంతో కూడిన భోజనమును చక్కగా చేసి పిల్లలకు వడ్డించాలని అదేవిధంగా పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన వంట నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోతో పాటు ఎస్సై పీరయ్య ఆ పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : ఈనెల తొమ్మిది నుంచి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 13వరకు పాదయాత్రగా బయలుదేరే శివపార్వతుల భక్తులకు అన్నధాణ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు నిర్వాహకులు మహర్షి విజయ్ కుమార్, వీరన్న గౌడ,ప్రభాకర్, హైదరాబాద్,మహర్షి నీలకంఠ పలువురు తెలియజేశారు. శుక్రవారం ప్లేట్లు,జగ్గులు స్పాన్సర్ చేసిన భక్తుడితో కలిసి విలేకరులతో మాట్లాడుతూ ఆదోని మీదుగా పాదయాత్ర ఎళ్లే భక్తులకు ఎమ్మిగనూరు బైపాస్ సమీపంలో గల హెచ్.పీ గ్యాస్ కార్యాలయం ఎదురుగా,బసవ కాంప్లెక్స్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు శివపార్వతుల భక్తాదుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.దానధర్మాల్లే కన్నా అన్నదానం గొప్పదన్న విషయాన్ని దాతలు చాటుకుంటున్నట్లు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.పవిత్రమైన అన్నదాన కార్యక్రమంలో ప్రతిపాదాచార్యుదు పాల్గొని ఆస్వాదించాల్సిందిగా వారు కోరారు.

ఉత్తమ పురస్కారాలు అందుకున్న వారికి సన్మానం

విశాలాంధ్ర-వెల్దుర్తి : 2023 గణతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు చేతుల మీదుగా వెల్దుర్తి మండలంలో వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులకు ఉత్తమ పురస్కారాలు అందజేయడం జరిగింది. అందులో భాగంగా వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉత్తమ ఉద్యోగుల ఎన్నికైన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు డిజిటల్ అసిస్టెంట్ ఎస్ ఎం డి రియాజ్ ,సంక్షేమ సహాయకులు యు.మహేష్‌లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు మండల విస్తీర్ణ అధికారి నరసింహులు పంచాయతీ కార్యదర్శులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కూలడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

విశాలాంధ్ర - హొళగుంద : మండల పరిధిలోని వందవాగారిలో విద్యుత్ స్తంభం కూలడానికి సిద్ధంగా ఉన్నదని ప్రజలు శుక్రవారం ఆరోపించారు .ఎన్నో ఏళ్ల క్రితం నాటిన విద్యుత్ స్తంభం బీటలు పారి అలాగే మిగిలి ఉన్నదని పగిలిన విద్యుత్ స్తంభం ఆధారంతోనే ఇండ్లకు విద్యుత్ కనెక్షన్లను అధికారులు ఇచ్చారని ప్రజలు తెలిపారు. విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలుతుందో ఎప్పుడు పడిపోతుందోనని ప్రజలు భయాందో ళనకు గురైతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కూలడా నికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

11న బహుజన పొలిటికల్ ఆవిర్భావ సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు : ఈనెల 11న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన పొలిటికల్ సెంటర్ ఆవిర్భావసదస్సు జరుగుతుందని దీనిని జయప్రదం చేయాలని ఆసంఘం నాయకులు శ్రీనివాసులు, జయన్నలు కోరారు. శుక్రవారం కలెక్టరేట్‌లో వారు సదస్సుకు సబంధి ంచిన కరపత్రాలను వారు విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ బౌద్ధరచతిత తాత్విక విశ్లేషకులు బొర్ర గోవర్ధన్, ఉస్మానియా యూనివర్శిటీ ప్రొఫెసర్ సపీ ఖాశీం వివిధ పార్టీల నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరు కావాలి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : ప్రత్యేక తరగతులకు విద్యార్థులు తప్పని సరిగా హాజరు కావాలని ఎంపీ డీవో వెంకట రమణప్ప అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని హెచ్ మురవణి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో రమణప్ప సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిర్వహించే ప్రత్యేక తరగతులకు 10వ తరగతి చదివే విద్యార్థులు హాజరు కావాలని, వలసలు వెళ్లొద్దని కోరారు. విద్యార్థులు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలన్నారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాన్ని విద్యార్థులు శ్రద్ధగా వినాలన్నారు. పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలు ఆధ్యాత్మిక చింతనతో మెలగాలి

విశాలాంధ్ర - హొళగుంద : మండల పరిధిలోని వందవాదలిలో నూతనంగా నిర్మిస్తున్న బసవన్న ఆలయం గర్భగుడి శిలా ద్వారాలను శుక్రవారం సిరుగుప్ప తాత రాజశేఖర్ ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్టించారు. సిరుగుప్ప తాత రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజలు దైవచింతన ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని కోరారు ధార్మిక సూత్రాలు అనుసరిస్తే ఎలాంటి ముప్పు వాటిల్లదని ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబాలను సుఖసంతోషాలతో గడపాలని విజ్ఞప్తి చేశారు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని అన్నారు భక్తులు ప్రజలు సహకారంతో దాదా పు 17లక్షల రూపాయలతో నిర్మించే బసవన్న,శిలా ఆలయాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని బేల్దారులకు విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో ప్రజలు భక్తులు వాల్మీకి కుల సంఘాల పెద్దలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.